# పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ.పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్ ,
గుంటూరు . ఆంధ్రప్రదేశ్.

వరకు
అందరు జిల్లా పథక సంచాలకులకు
మరియు VMC PO
ఆంధ్రప్రదేశ్.

ఆర్.సి.నెం: 2096 / ఏ.పి. మెప్మా/ డి, తేది: 31 /10/2017.

విషయము: మెప్మా పట్టణ ప్రాంతాలలో సంఘాలు/ సమాఖ్యల ను అంతర్గత ఆడిట్ ను నిర్వాహించుటకు ప్రతి జిల్లాలో కమ్యూనిటీ ఆడిటర్ ల ఎంపిక గురించి.

సూచిక. 2017_18 AWFP యాక్షన్ ప్లాన్ ప్రకారం.

***

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ గత 10 సంవత్సరాల నుండి పట్టణ పేదరిక నిర్మూలన కొరకు చాలా కార్యక్రమాలను చేపట్టటం జరిగింది. దీన్ దయాళ్ అంత్యోదయ యోజనా జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం (ఎన్.యు.ఎల్.ఎమ్) ఆంధ్ర ప్రదేశ్ మెప్మా ద్వారా పట్టణాలలోని పేద, నిరుపేదలను గుర్తించి వారిని చైతన్య పరచి, స్వయం సహాయక సంఘాలు గా ఏర్పాటు చేయటం జరిగింది. పేదరిక నిర్మూలన ప్రధాన ధ్యేయంగా ఏర్పడిన "మెప్మా" కార్యక్రమాలలో అత్యంత ముఖ్యమైనది, గుండె లాంటిది "సామాజిక సమీకరణ - సమస్థల నిర్మాణము- బలోపేతము". పేదలతో కూడిన సంఘాలు, సమైఖ్యలు ఎంత పటిష్టముగా ఉంటే, వాటి ద్వారా జగిగే కార్యక్రమాలు అంత బాగా అమలు అవుతాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని 110 పట్టణాలలోని 19,50,000 మంది నిరుపేద మహిళలను సంఘటిత పరచి వారిని 1,95,000 స్వయం సహాయక సంఘాలుగా, ఆ సంఘాలను 7,050 స్లమ్ సమాఖ్యలుగా మరియు 137 పట్టణ సమాఖ్యలుగా ఏర్పాటు చేయడం జరిగింది.

పట్టణాలలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులు వారు చేసుకొనుచున్న పొదుపు వివరాలను, తీసుకొన్న ఋణం, చెల్లింపు వాయిదా వివరాలను వ్రాసుకొనుటకు, వారి సంఘం నుండి చదువుకొన్న ఒక వ్యక్తిని ఎంపిక చేసుకొని వారికి పుస్తక నిర్వాణపై 2 రోజుల శిక్షణాకార్యక్రమాలను ఇప్పించడం జరుగుచున్నది.

అలాగే సంఘాలలోని/సమాఖ్య సభ్యులకు వారి యొక్క నగదు లావాదేవీలలో పారదర్శకత తో అమలు చేసుకొనేందుకు మరియు వారి లావాదేవీలను సంవత్సరం వారిగా లెక్కలు చూసుకోనుటకు వారిలో అర్హులైన కొంత మందికి లెక్కల తనిఖీ పై శిక్షణ ఇవ్వవలసిన అవసరం వున్నది. అందుకోసం డిగ్రీ అర్హతగల సంఘ సభ్యాలను తీసుకోని వారికి లెక్కల తనికీ (అడిట్) నిర్వాహణ లో శిక్షణను ఇప్పించవలసిన అవసరం

వున్నది. ఈ ఎంపిక ప్రక్రియ ను 15-11-2017 లోపు పూర్తి చెయ్యవలయును. అలాగే పట్టణాల వారిగా అడిటర్స్ గా ఎంపికైన వారి లిస్టు ను 16-11-2017 లోపులగా మెప్మా ప్రధాన కార్యాలయము నకు పంపాలి.

**కమ్యూనిటి ఆడిటర్ ఎంపిక కు అర్హతలు:**

- పొదుపు సంఘంలో సభ్యురాలై ఉండాలి.
- 25సం. పై నుండి 45 సం|| వయస్సు లోబడి ఉండాలి.
- బి.కామ్. / సమానమైన డిగ్రీ లేదా ఇంటర్మీడియట్ నందు (సి.ఈ.సి) చదివి పొదుపు సంఘం పుస్తకాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలి.
- ప్రాజెక్టు ద్వారా పుస్తక శిక్షణా కార్యక్రమాలకు హాజరైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి.
- చొరవ, ఓర్పు, మరియు సహనంతో, నీతి, నిజాయితీ తో, అంకిత భావం, సేవా భావంతో ప్రతిఫలాపేక్ష లేకుండా పారదర్శకతతో పనిచేయ గలిగినవారై ఉండాలి.
- తనకు కేటాయించిన జిల్లా/మునిసిపాలిటిలో సమాఖ్య పుస్తకాలు పూర్తిగా అంతర్గత లెక్కల తనిఖీ చెయ్యగలిగినవారై వుండాలి.

**అనర్హతలు:**

- ఎంపికైన కమ్యూనిటి ఆడిటర్స్ సంఘ/ సమాఖ్య ల కార్యక్రమాల పై వ్యతిరే భావం కలిగివుం డేవారు
- సంఘ/ సమాఖ్య ల సభ్యుల సమక్షంలోనే పుస్తకాల తనిఖీలు చేయ్యనివారు.
- అర్థిక లావాదేవీలను దుర్వినియోగ పరిచేవారు.
- ఇది వరకు ఎలాంటి ఫిర్యాదులు, అభియోగాలు మోపబడిన వ్యక్తులు అనర్హులు

**కమ్యూనిటి ఆడిటర్ ఎంపిక విధానం:**

- ఒక జిల్లాను ఒక యూనిట్ గా తీసుకోని ఆ జిల్లాలోని పట్టణాలలో ఉన్న ప్రతి 100 SLFs కు ఒక కమ్యూనిటి ఆడిటర్ ను ఎంపికచెయ్యాలి.
- TMC 100 SLFs కి 1:3 చొప్పున ఎంపిక చేసి ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి పంపవలెను, తరువాత ప్రాజెక్ట్ డైరెక్టర్ వారు దానిని పరిశీలించి మిషన్ డైరెక్టర్ వారికి పంపిన యెడల మిషన్ డైరెక్టర్ వారు వారిలో ఒకరిని కమ్యూనిటి ఆడిటర్ గ ఎంపిక చేయడం జరుగుతుంది.

**విధులు – భాద్యతలు:**

1) 2017 మార్చి నాటికీ 5 సం||లు పూర్తి చేసుకున్న ప్రతి సంఘములో ఆడిట్ నిర్వహించావలెను
2) 5 సం||లు పైబడిన సంఘంను 1 సం|| నకు ఒకసారి ఆడిట్ నిర్వహించావలెను

3) రిజిస్టర్ అయిన స్లమ్ సమాఖ్య / పట్టణ సమాఖ్య లోను ప్రతి 1 నెలకు ఒకసారి ఆడిట్ చేయించాలి.
4) తనకు కేటాయించిన పరిధి లోని సంఘాల/ సమాఖ్య పుస్తక నిర్వహణ 100% జరిగేలా చూడాలి.
5) ఆడిట్ జరుగు సమయంలో ప్రతి సంఘం నుండి 100 శాతం సభ్యులు / స్లమ్ సమాఖ్య / పట్టణ సమాఖ్యలోని EC సభ్యులు 100% హాజరు అయ్యేవిధంగా చూడాలి.
6) ఆడిట్ చేసిన అంశాలను సభ్యులందరికీ బహిర్గత పరచవలేను. ఆడిట్ జరిగిన తర్వాత Observations/ Check list ఒక కాపీ సంబంధిత సంఘ తీర్మానంలో పొందు పరచాలి.
7) ప్రతి సంఘం/ సమాఖ్యల డి.సి.బి. మరియు గ్రేడింగ్ లను తయ్యారు చెయ్యాలి.
8) రాష్ట్రంలోని / జిల్లాలోని ఏ పట్టణమునకైనా వెళ్లి ఆడిట్ నిర్వహించుటకు సిద్దంగా ఉండాలి.
9) ప్రాజెక్టు / టి.ఎల్.ఎఫ్. నియమించిన ఛార్టర్డ్ అకౌంటు ద్వారానే ఫైనాన్సియాల్ సంవత్సర ఆడిట్ చేయించుకోవలేయును.

**ఆడిట్ ఫీజు వివరములు:**

1) 5 సం||లు నిండిన ప్రతి సంఘం నకు 1 సం|| ఆడిట్ చేయడానికి రూ. 150 (రవాణా మరియు బోజన ఖర్చులు కలిపి) చొప్పున ఐదు సంవత్సరములకు రూ. 750/_
2) స్లమ్ సమాఖ్యకు 1 నెలకు ఒకసారి రూ. 150 (రవాణా మరియు బోజన ఖర్చులు కలిపి).
3) పట్టణ సమాఖ్యకు 1 నెలకు ఒకసారి రూ. 150 (రవాణా మరియు బోజన ఖర్చులు కలిపి).

DPMU Accounts Officer/ Admin Officer ప్రతి నెల కనిసం 25 SLFs/TLFs పుస్తకాలు తనిఖీ చేసి కమ్యూనిటీ ఆడిటర్ రిపోర్ట్ తో కలిపి తాము జరిపిన observations ని MEPMA ప్రధాన కార్యాలయం కి తప్పనిసరిగా పంపవలెను.

సంఘమునందు కమ్యూనిటీ ఆడిట్ నిర్వహించిన తరువాత కమ్యూనిటి ఆడిటర్స్ ఆడిట్ కు సంభందించిన సమాచారం ను (మిగిలిన నగదు, పొదుపు, అప్పులు, వడ్డీల వివరాలు మరియు ఆడిటర్ పరిశీలించిన వివరాలు) సంఘ సభ్యులకు మీటింగు ద్వారా వివరించాలి.

అంతేకాకుండా సంఘమునందు కమ్యూనిటీ ఆడిట్ నిర్వహించిన తరువాత కమ్యూనిటి ఆడిటర్స్ ఆడిట్ రిపోర్ట్ ను ఒక కాపి మిషన్ డైరెక్టర్, మెప్మా వారికి మరో కాపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వారికి మరియు సంభందిత SLFకు క్రింద తెలిపిన చెక్ లిస్టును జతపరుస్తూ పంపించవలెను.

[signature]
మిషన్ డైరెక్టర్, మెప్మా.
31.10.2017.

## చెక్ లిస్టు

1. సంఘ పుస్తక నిర్వహణ చేస్తున్నది ఎవరు :

2. సంఘములో నాయకత్వ మార్పిడి జరిగినదా? లేదా :

3. ప్రస్తుత లీడరు ఎన్ని సంవత్సరములనుండి లీడరుగా ఉన్నది :

4. సంఘములో తీర్మానాలు రాస్తునారా ? లేదా :

5. సంఘ సమావేశాల సంఖ్య :

6. సంఘములో ఇప్పటి వరకు ఎంత పొదుపు ఉండాలి, ఎంత ఉన్నది :

7. సంఘములో అధికంగా ఋణాలు తీసున్న సభ్యురాలు ఎవరు :

8. వడ్డీ లేని ఋణాల గురించి సభ్యులకు తెలుసా లేదా :

9. స్త్రీ నిధి ఋణాల గురించి సభ్యులకు తెలుసా లేదా :

10. 60 సం|| లు నిండిన సభ్యులు సంఘమునందు ఉన్నారా ? :
ఉంటె వారి పేర్లు వ్రాయవలెను

11. మెప్మా పధకం గురించి సంఘ సబ్యులకు తెలుసా లేదా :

12. మెప్మా అందించే సేవలపై సభ్యుల సంతృప్తి ఏవిదంగా ఉన్నది :
(బాగుంది, చాల బాగుంది, బాగాలేదు)

13. మెప్మా ద్వారా వచ్చిన నిధులు మరియు ఖర్చులు వివరములు :